
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 102 | బుధవారం 22 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-



## తమ్మినేని సీతారాంపై సమగ్ర విచారణకు ఆదేశించాం

వైసీపీ నేత, అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూ భాగోతాలపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన... స్పీకర్‌గా ఉన్నప్పుడు నీతులు చెప్పిన తమ్మినేని ఇలాంటి దారుణాలకు ఒడిగట్టడం దారుణమన్నారు. బతికి ఉన్న వ్యక్తిని చనిపోయినట్లు చిత్రీకరించి సాక్ష్యాలు తారుమారు చేసేందుకు ప్రయత్నించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా పరువు తీసిన వారిని ధర్మాన వంటి నేతలు వెళ్లి పరామర్శించడం, జగన్ వారిని సమర్థించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాజకీయ కక్షసాధింపులు తమ సంస్కృతి కాదని, తప్పు చేసిన ఎవరినైనా కూటమి ప్రభుత్వం చట్టప్రకారం శిక్షించి తీరుతుందని స్పష్టం చేశారు.

### భోగాపురం విమానాశ్రయ

# ప్రారంభోత్సవానికి ఆహ్వానం



**ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ.. ఢిల్లీలో ప్రధానితో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ**

**ఆగస్ట్ 1న జరగనున్న కార్యక్రమానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు**

**ప్రత్యేక బాధ్యతలతో నలుగురు ఐఏఎస్ అధికారుల నియామకం**

**ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని అంచనా**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఆగస్ట్ 1వ తేదీన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరా యలు, కలిశెట్టి అప్పలనాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి అత్యంత కీలకమని, దీని ప్రారంభోత్సవానికి తప్పక రావాలని వారు ప్రధానిని కోరారు. మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నలుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, రాజమండ్రి కమిషనర్ రాహుల్ మీనా, గుంటూరు కమిషనర్ మయూర్ అశోక్‌లు ప్రజా అవసరాలు, పారిశుద్ధ్య వ్యవహారాలు పర్యవేక్షిస్తారు. వీరికి సహకారం అందించేందుకు మరో 26 మంది నాన్-క్యాడర్ అధికారులను కూడా నియమించారు. వీరంతా విజయనగరం జిల్లా కలెక్టర్‌కు రిపోర్ట్ చేస్తూ ఏర్పాట్లను సమన్వయం చేయనున్నారు. విజయనగరం జిల్లాలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్న ఈ 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ఉత్తరాంధ్ర ప్రాంతానికి మణిహారంగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం ఏర్పాటు తర్వాత ఆ ప్రాంతంలో వచ్చిన అభివృద్ధి తరహాలోనే భోగాపురం పరిసరాలు కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వేలాదిగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా ఘనంగా

## ఆరు వారాల గరిష్ఠానికి ముడి చమురు

**95 డాలర్లు దాటిన బ్రెంట్ క్రూడ్**

**అంతర్జాతీయ ఉద్రిక్తతలు, సరఫరా ఆందోళనలే కారణం**

**ద్రవ్యోల్బణం, రవాణా ఖర్చులపై ప్రభావం చూపే అవకాశం**

**ఒపెక్‌ం దేశాల నిర్ణయాలపై ఆధారపడనున్న మార్కెట్ గమనం**



## విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ పై బిజెపి మూకల దాడిని ఖండిస్తున్నాం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**



**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 22** విజయవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బిజెపి మూకల దాడిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఈశ్వరయ్య నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్టులకు నిరసనగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ర్యాలీపై బిజెపి ఘర్షణకు దిగటం దుర్మార్గం. విజయవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై బిజెపి మూకలు దాడులకు తెగబడటం దుర్మార్గం. నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ఒక బాధ్యతాయుత స్థానంలో ఉన్నారనే విషయాన్ని విస్మరించి, కేవలం బిజెపి నేతగానే బిజెపి శ్రేణులు చూడటం అవివేకం. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, అనాలోచిత విధానాలను ప్రశ్నించిన, విమర్శించిన వారిపై బిజెపి కుయుక్తులు పన్నుతూ దాడులు బెదిరింపులకు, పాల్పడుతోంది. పోలీసులచే అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతోంది. విజయవాడలో బిజెపి మూకల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. బిజెపి దాడుల వెనక రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఉండిఉంటుందన్న పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు లేకుండా ఏపీలో బిజెపి దాడులకు తెగబడే సాహసం చేయలేదనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులు, ఉన్మాద చర్యలు అత్యంత హేయం. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై, ర్యాలీపై దాడులకు తెగబడిన బిజెపి మూకలను తక్షణమే అరెస్ట్ చేయాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాతంత్ర వాదులంతా బిజెపి దుర్మార్గ చర్యలను ఖండించాలని కోరుతున్నాం



## ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామివారి బ్రహ్మోత్సవాలు

**జూలై 30 వరకు వాహనసేవలు -- జూలై 31న పుష్పయాగం ప్రతిరోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు**

**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 22**

నందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఉదయం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ మధ్య ఉదయం 7.45 నుంచి 8.15 గంటల వరకు గరుడ చిహ్నంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించి ఉత్సవాలకు శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు. అనంతరం స్వామివారి ఆస్థానం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఉదయం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథస్వామివారు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివారదేవతలతో కలిసి బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడవీధుల్లో దివ్యంగా విహరించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారనే విశ్వాసంతో ఈ ఊరేగింపును నిర్వహించడం ఆనవాయితీ. ధ్వజారోహణం ద్వారా అష్టాదశ గణాలు, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్లు ఆగమశాస్త్రాలు పేర్కొంటాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ఎ. ప్రశాంతి, ఏఈవో రవి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు - మిగతా 2లో



# విద్యార్థుల వెంటే ప్రభుత్వం



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటిసారిగా స్పందించారు. ఇది జాతీయ సమస్య అని, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. దిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో 'మంగళ్ మిలన్' పేరుతో జరిగిన ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. సమావేశం అనంతరం ఎన్‌డీఏ నేతలకు, ఎంపీలకు ప్రధాని మోదీ చేసిన కీలక సూచనలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష పేపర్ లీక్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు), దేశ ఆర్థిక పురోగతి తదితర అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు.

**'నీట్ పేపర్ లీక్ జాతీయ సమస్య'**

నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని మోదీ స్పష్టమైన సందేశం ఇచ్చారని కిరణ్ రిజిజు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల వెంటే నిలుస్తుందని, ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశమని ప్రధాని పేర్కొన్నట్లు వెల్లడించారు. ఈ సమస్యను రాజకీయ కోణంలో చూడకుండా, జాతీయ సమస్యగా భావించి పరిష్కరించాలని ప్రధాని సూచించారని చెప్పారు. పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ ఆదేశించినట్లు రిజిజు తెలిపారు. అవసరమైతే న్యాయ నిపుణులతో సంప్రదించి చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ పరిధిలో జరిగే పేపర్ లీక్ ఘటనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రధాని స్పష్టం చేసినట్లు వెల్లడించారు.

**'మనందరి బాధ్యత అదే**

పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు జరిగేలా విపక్షాలు సహకరించాలని ప్రధాని మోదీ తెలిపినట్లు కిరణ్ రిజిజు పేర్కొన్నారు. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చని, కానీ దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంపీలందరిపై ఉందని ప్రధాని సూచించినట్లు తెలిపారు. పిల్లలను రెచ్చగొట్టొద్దని, తప్పుడు మార్గంలోకి వెళ్లడం సులభమని అన్నారు. కానీ తిరిగి సరైన మార్గంలోకి రావడం చాలా కష్టమని, వారు సరైన మార్గంలో వెళ్లేలా చూసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నట్లు చెప్పారు. నీట్ పరీక్షలో అక్రమాలపై నివేదికలు అందిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకుందని, కిరణ్ రిజిజు తెలిపారు. ఈ వ్యవహారంలో 13 మందిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా రీ-ఎగ్జామ్‌ను విజయవంతంగా నిర్వహించి వెంటనే ఫలితాలను సైతం వెల్లడించామన్నారు.

**'రైతుల ప్రయోజనాలే ముఖ్యం'**

ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఎంతో ఫలవంతంగా జరిగిందని కిరణ్ రిజిజు తెలిపారు. ఇటీవల దేశం సాధించిన విజయాలు, వివిధ దేశాలతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై ప్రధాని, ఎంపీలకు వివరించారని చెప్పారు. వివిధ దేశాలతో కుదుర్చుకున్న ఎఫ్‌టీఏలపై మాట్లాడిన ప్రధాని, రైతుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చినట్లు రిజిజు వెల్లడించారు. ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకున్నా రైతుల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలే తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన సభ్యులను కూడా సమావేశంలో స్వాగతించినట్లు పేర్కొన్నారు. నీట్ పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు అవకతవకలు, పరీక్ష రద్దు అనంతరం విద్యార్థుల ఆత్మహత్యల అంశాలపై ప్రధాని మోదీ మౌనంగా ఎందుకు ఉంటున్నారంటూ విపక్షాలు విమర్శిస్తూ వచ్చాయి. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని సీజేపీ నిరసనలు చేపట్టింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తోంది.

# 'మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి



నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై దిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ నివాసం వద్ద ధర్నాకు దిగారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సహా అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్యనేతలు ప్రధాని నివాసం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. అంతకుముందు దేశంలోని యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ నేతలతో జితేంద్ర సింగ్ చర్చ**

మోదీ ఇంటి ముందు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నేతలు చేతులకు తాళ్లు కట్టుకొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ వాదనను పార్లమెంటులో ఆలకించడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రహదారులపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలతో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చర్చలు జరుపుతున్నారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బలగాలను మోహరించారు.

**విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారు!**

అంతకుముందు దేశంలో యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**అరెస్ట్ అయినవారి జాబితా కావాలి!**

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో, పోలీసులు అరెస్టు చేసి, ఎఫ్?ఐఆర్? నమోదు చేసిన నిరసనకారుల జాబితాను విడుదల చేయాలని ఆప్? అధినేత కేజ్రీవాల్ దిల్లీ పోలీసులను కోరారు. ఈ మేరకు మంగళవారం దిల్లీ డీసీపీకి ఆయన ఓ లేఖ రాశారు. చాలా మందిపై ఎలాంటి ఎఫ్?ఐఆర్ నమోదు చేయకుండానే అదుపులోకి తీసుకున్నట్లు తనకు తెలిసిందని అన్నారు. అందువల్ల బాధితులకు న్యాయ సహాయం చేసేందుకు వీలుగా ఎఫ్ఐఆర్ జాబితాను, అరెస్టు చేసిన నిరసనకారుల వివరాలను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి

ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర మంత్రి, ఎల్‌జేపీ (ఆర్వీ) అధినేత చిరాగ్ పాశ్వాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల ఆవేదనను గౌరవించాలని, వారి గొంతును బలప్రయోగంతో అణచివేయడాన్ని తాను సమర్థించనని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని, ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని అన్నారు. విద్యార్థుల నిరసనలపై సానుకూలంగా స్పందించిన తొలి మంత్రి పాశ్వాన్ కావడం గమనార్హం. విద్యార్థి ప్రతినిధులు చర్చలకు ముందుకొచ్చినప్పుడు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా వారితో సమావేశమై సమస్యలపై చర్చించారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగానే ఉంటుందని చెప్పారు. అయితే నిరసనలు హద్దులు దాటి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అధికారులు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, అయినప్పటికీ అలాంటి పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నీట్ సహా పోటీ పరీక్షల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యార్థులు, సీజేపీ కార్యకర్తలు జంతర్‌మంతర్ నుంచి పార్లమెంట్ వైపు ర్యాలీ నిర్వహించగా, పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ విద్యార్థుల భావోద్వేగాలను గౌరవించాలని కేంద్రానికి సూచించారు.

# బ్రిటన్‌లో నూతన శకం




బ్రిటన్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశపు మొట్టమొదటి కృత్రిమ మేధ (ఏఐ) మంత్రిగా భారత మూలాలున్న కనిష్క నారాయణ్‌ను నియమిస్తున్నట్లు నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ ప్రకటించారు. శరవేగంగా విస్తరిస్తున్న ఏఐ సాంకేతికతలో ప్రపంచస్థాయి అగ్రగామిగా నిలవాలన్న యూకే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకం అద్దం పడుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఏఐతో ముడిపడిన అవకాశాలను, సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఏఐ నియంత్రణ, నైతిక వినియోగం, ఆర్థిక వ్యవస్థతో దాని అనుసంధానం వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టెక్నాలజీ పాలసీ, ఆవిష్కరణల రంగంలో అపార అనుభవం ఉన్న కనిష్క నారాయణ్ నియామకాన్ని ఒక వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకుంటూనే, దానితో ముడిపడిన ముప్పులను నివారించడం ఆయన ప్రధాన బాధ్యత కానుంది. కనిష్క వేల్స్ నుంచి ఎంపీగా గెలుపొందారు. ప్రధాని ఆండీ బర్న్‌హామ్ భారత మూలాలున్న ఇద్దరికి తన కేబినెట్లో చోటు కల్పించారు. వారిలో కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీ ఉన్నారు. కనిష్క గతంలో కీర్ స్టార్మర్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేశారు. అప్పట్లో ఆన్ లైన్ భద్రత, కృత్రిమ మేధ విభాగాలను పర్యవేక్షించిన ఆయన, ఇప్పుడు పూర్తిస్థాయిలో ఏఐ మంత్రిగా నియమితులయ్యారు. బీహార్‌లో జన్మించిన కనిష్క నారాయణ్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. 2024 ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన ఆయన, 2025లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక లీసా నాండీ, కీర్ స్టార్మర్ ప్రభుత్వంలో సాంస్కృతిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. మాంచెస్టర్‌లో జన్మించిన ఆమె తండ్రి దీపక్ నాండీ పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారు కాగా, తల్లి బ్రిటన్ జాతీయురాలు. లీసా 2010 నుంచి విగాన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామివారి బ్రహ్మోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు.

ప్రతిరోజూ వాహనసేవలు

బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు, రాత్రి 7 గంటలకు శ్రీ సౌమ్యనాథస్వామివారు వివిధ దివ్య వాహనాలపై నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

వాహనసేవల వివరాలు

జూలై 22: ధ్వజారోహణం -- రాత్రి యాలి వాహనం

జూలై 23: ఉదయం పల్లకీ సేవ రాత్రి హంస వాహనం

జూలై 24: ఉదయం పల్లకీ సేవ రాత్రి సింహ వాహనం

జూలై 25: ఉదయం కల్పవృక్ష వాహనం -- రాత్రి హనుమంత వాహనంజూలై 26: ఉదయం శేష వాహనం -- రాత్రి గరుడ వాహనంజూలై 27: ఉదయం సూర్యప్రభ వాహనం -- రాత్రి చంద్రప్రభ వాహనంజూలై 28: ఉదయం 10 గంటలకు ఆర్జిత కల్యాణోత్సవంరాత్రి గజ వాహనంజూలై 29: ఉదయం 9 గంటలకు రథోత్సవం -- రాత్రి అశ్వ వాహనంజూలై 30: ఉదయం చక్రస్నానం -- రాత్రి ధ్వజావరోహణం

జూలై 31: సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం

జూలై 28న ఆర్జిత కల్యాణోత్సవం

జూలై 28వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవంలో గృహస్థ దంపతులు రూ.500 టికెట్‌తో పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు టీటీడీ తరపున ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదాలు అందజేయనున్నారు.

ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులకు ఆధ్యాత్మికానందం

బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీతం, హరికథ, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి.

----------------

## ఢిల్లీలో ఉద్రిక్తత

నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది.

నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి.

చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.

## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం

సింధు జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలో ఇక కొనసాగే అవకాశం లేదని భారత్ తేల్చిచెప్పింది. పాకిస్థాన్ ఉగ్రవాదానికి ఇచ్చే మద్దతును నమ్మదగిన విధంగా, శాశ్వతంగా నిలిపివేసే వరకు ఈ ఒప్పందాన్ని నిలిపివేసి ఉంచుతామని స్పష్టం చేసింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం గురించి మళ్లీ ఆలోచించాలన్నా, లేదా పునఃసమీక్షించాలన్నా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఆపడమే ప్రాథమిక షరతు అని, ఆ తర్వాతే చర్చలు సాధ్యమవుతాయని పేర్కొంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, తాము బాధితులమంటూ ప్రపంచవ్యాప్తంగా సానుభూతి పొందేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. ఇటీవలే కెనడా విదేశాంగ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించినప్పుడు, ఈ అంశాన్ని లేవనెత్తాలని పాక్ పట్టుబట్టింది. అయితే ఏ దేశమూ పాక్ వాదనలను నమ్మడం లేదు. సింధు నదీ జలాల ఒప్పందం ప్రకారం, ఏదైనా వివాదం వస్తే దశల వారీగా పరిష్కరించుకోవాలి. మొదట రెండు ప్రభుత్వాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగాలి. ఆ తర్వాత తటస్థ పరిశీలకులను (న్యూట్రల్ అబ్జర్వర్స్)ను సంప్రదించాలి. చివరి దశలో అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. కానీ పాకిస్థాన్ ఈ నిబంధనలను ఉల్లంఘించి, నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అందుకే ఈ న్యాయస్థానం తీర్పు, నిర్ణయాలు ఏవీ తమ నిర్ణయాన్ని మార్చలేవని భారత్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ ఒప్పందం గురించి మాట్లాడుతూ పాక్ నవ్వులపాలు అవుతోంది. వాస్తవానికి పాక్? తన భూభాగంలోని జలవనరులపై డ్యామ్‌లు నిర్మించుకోవడానికి లేదా నీటిని నిల్వ చేసుకోవడానికి ఎలాంటి ఆంక్షలు లేవు. కానీ పాక్ ఆ పనులేవీ చేకుండా, సమస్యలన్నింటికీ భారతదేశమే కారణమని ప్రపంచానికి చెప్పాలని విఫలయత్నం చేస్తోంది. అక్కడితో ఆగకుండా, భారత్? పరిధిలోకి వచ్చే తూర్పు నదులపై చేపడుతున్న పనులపై కూడా అనవసర ఫిర్యాదులు చేస్తోంది.

**అప్పుడు పాకిస్థానే వద్దని కోరింది!**

ఇండస్ వాటర్ ట్రీటీని పునఃసమీక్షించాలని 2023లో భారత్ కోరినప్పటికీ పాకిస్థాన్? దానిని నిరాకరించింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం 1950ల నాటి ఇంజినీరింగ్ సాంకేతికతపై ఆధారపడి ఉంది. గత ఆరు దశాబ్దాల్లో భారత్ జనాభా, అభివృద్ధి అవసరాలు, స్వచ్ఛమైన ఇంధనాల (క్లీన్ ఎనర్జీ) అవసరాలు, తాగునీరు, సాగు నీటి డిమాండ్, వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లు, సాంకేతికి సమార్థ్యాలు పూర్తిగా మారిపోయాయి. ఈ వాస్తవాలను పాకిస్థాన్? ముందు ఉంచినప్పటికీ, వారు అప్పట్లో చర్చించడానికి నిరాకరించారు. పైగా అంతర్జాతీయ వేదికలపై సాంకేతికపరమైన సాకులు చూపుతూ భారత్ చేపట్టిన జల విద్యుత్? ప్రాజెక్టులను ఆలస్యం చేయడానికి పాక్? ప్రయత్నించింది.

**ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి గల కారణమేంటి?**

కశ్మీర్?లోని పహల్గాంలో హిందూ పర్యటకులే లక్ష్యంగా పాక్? ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది పౌరులను ఘోరంగా చంపేశారు. దీనితో 2025 ఏప్రిల్? 23న జరిగిన క్యాబినెట్? కమిటీ ఆన్? సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత్ నిర్ణయించింది. పరస్పర నమ్మకం, సద్భావన, శాంతియుత సహజీవనం ఉన్నప్పుడు ఈ ఒప్పందం సాధ్యమని, కానీ పాక్ ఉగ్రచర్యల వల్ల ఆ వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొంది. వాస్తవానికి ఈ ఒప్పందాన్ని భారత్? నిలిపివేసినప్పటికీ, మానవతా దృక్పథంతో వరదలు వచ్చినప్పుడు పాకిస్థాన్?కు?

## సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరిన గోరంట్ల సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు.



**అంకుశం న్యూస్ జులై 22 గోరంట్ల:-** గోరంట్ల పట్టణంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలు త్రాగునీరు,డ్రైనేజీలు, రోడ్లు, వీధిలైట్లు, ప్రస్తుత అభివృద్ధి పనులతో పాటు కదిరి నుండి 7 - 30 గంటల తర్వాత ఆర్డినరీ ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరణ తదితర సమస్యలపై గోరంట్ల సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు నాగే నాయక్, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, బీ రే వేణుగోపాల్ రాయల్, జయరామ్ లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎస్ సవితమ్మ దృష్టికి పెనుకొండ క్యాంపు కార్యాలయంలో దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు, ఈ సమస్యలను తెలుసుకున్న మంత్రి సవితమ్మ వెంటనే తక్షణం స్పందించి సంబంధిత అధికారులతో మా ఫోన్లో మాట్లాడారు అనంతరం గోరంట్ల సమస్యలను,దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు అంతేకాకుండా సంబంధిత అధికారులకు సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## గంజాయి కేసులో ముద్దాయి అరెస్టు



**రాప్తాడు అంకుశం న్యూస్ జూలై 22** కొద్ది నెలల క్రితం నమోదైన గంజాయి కేసులో పరారీలో ఉన్న ఓ ముద్దాయిని రాప్తాడు పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ?రాప్తాడు సీఐ సి. వెంకటేశులు తెలిపిన వివరాల ప్రకారం... రాప్తాడు పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన మత్తు పదార్థాల నిరోధక చట్టం (ఎన్. డీ.పీ.ఎస్) ("నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ - 1985") కింద నమోదైన గంజాయి కేసులో అనంతపురం నగరం తపోవనం ప్రాంతానికి చెందిన మనోజ్ జాకబ్ కుమారుడు అరుణ్ జాకబ్ అలియాస్ అరుణ్ రాస్తా గత కొంతకాలంగా పరారీలో ఉన్నాడు. ?ఈ క్రమంలో బుధవారం రాప్తాడు సమీపంలోని జాతీయ రహదారి బ్రిడ్జి వద్ద విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించి అతడిని అరెస్ట్ చేశామన్నారు. నిందితుడి వద్ద నుంచి డ్రగ్స్ వాడకానికి ఉపయోగించే వివిధ పరికరాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ: రాప్తాడులో 89.10 శాతం డిజిటలీకరణ పూర్తి

?-- ఓట్లు తొలగిపోతాయని ఎవరూ అనుమానపడొద్దు
-- ఈ నెల 24 నాటికి ప్రక్రియ పూర్తికి చర్యలు
-- ఎన్నికల నమోదు అధికారి వెంకట నారాయణ



**రాప్తాడు అంకుశం న్యూస్ జులై 22** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఓ. ఆనంద్ సూచనల ప్రకారం రాప్తాడు నియోజకవర్గంలో ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేశామని నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి వెంకట నారాయణ తెలిపారు. బుధవారం సాయంత్రం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ?ల్ ఓట్లు తొలగిపోతాయని (డిలీట్ అవుతాయని) ఏ ఒక్కరూ అనుమానపడకూడదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు భద్రంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ?రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం 2,52,865 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 2,25,313 మంది (89.10 శాతం) ఓటర్ల వివరాల డిజిటలీకరణ పూర్తయినట్లు తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సంయుక్తంగా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో ఈ ప్రక్రియను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. ?ఇంకా రావాల్సిన 27,562 ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించడంతో పాటు, ఓటర్ల వివరాల్లో సవరణలు/తప్పులు ఉన్న 59,498 దరఖాస్తులను సరిచేసే ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల ద్వారా ఈ నెల 24వ తేదీ లోపు శరవేగంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

## ఎల్ నీఓతో రైతుల నష్టపోకుండా ఖచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించుకోండి

**మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య**




**అంకుశం న్యూస్ విడపనకల్ జూలై 22 :** ఎల్ నీఓ ప్రభావంతో రైతుల నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని విడపనకల్లు మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య సూచించారు బుధవారం మండల పరిధిలోని చీకలగురికి,కరకముక్కల గ్రామాలలో

పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కంది పంట విత్తు సమయం ఆగస్టు 15 తేదీ వరకు విత్తనం వేసుకోవచ్చుని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కనుక కంది పంటకు ఇన్సూరెన్స్ ఎకరాకు 80 రూపాయలు చొప్పున మీసేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావం ఉంది కాబట్టి రైతులకు ఇన్సూరెన్స్ వలన ప్రయోజనం ఉంటుందని వివరించారు.చీకలగురికి గ్రామంలో రైతు రామాంజనేయులు పొలంలో కంది పంట విత్తనం వేస్తున్న రైతుతో మాట్లాడుతూ కంది పంట సాగు విధివిధానాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరూ తప్పనిసరిగా గడువు ముగిసే లోపు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్ నాథ్,ఆర్ఎస్కే సిబ్బంది షేక్షావలి,చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం నిధుల విడుదలతో ఆడబిడ్డల ఆనందోత్సవం



**అంకుశం న్యూస్, బుక్కపట్నం,జూలై:22:** కూటమి ప్రభుత్వం ప్రకటించిన రెండో విడత తల్లికి వందనం నిధుల విడుదలతో బుధవారం పాఠశాలల్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు ఆనందోత్సవం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ 13వేల రూపాయలు తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది.పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం వలన పిల్లల విద్యాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోనూ,ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ తారతన్యం లేకుండా నిధులు విడుదల చేయడం ఆనందదాయకమని తెలిపారు.కుటుంబంలో చదువుతున్న విద్యార్థులు ఒకరున్న ఇద్దరు ఉన్న ముగ్గురు ఉన్న నలుగురు ఉన్న ప్రతి ఒక్కరికి తల్లికి వందనం అమలు చేయడం ఆనందం గా ఉందని తెలిపారు.తల్లికి వందనం ద్వారా నిరుపేద కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొందని వారు తెలిపారు.తల్లికి వందనం నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తల్లికి వందనంతో ప్రతి విద్యార్థికి అండగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అంకుశం న్యూస్, అనంతపురం,జూలై:22: విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం చారిత్రాత్మక నిర్ణయమని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది 67 లక్షల మందికి పైగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం జమ చేస్తున్నామని,ఇందుకోసం ప్రభుత్వం రూ.10,120 కోట్ల నిధులు విడుదల చేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వంలో కుటుంబానికి ఒక విద్యార్థికే పరిమితమైన పథకం కారణంగా పలువురు పిల్లలు నష్టపోయారని,కూటమి ప్రభుత్వం ఆ అన్యాయానికి ముగింపు పలుకుతూ ఇంట్లో ఎంత మంది చదివే పిల్లలు ఉన్నా అందరికీ 'తల్లికి వందనం'వర్తింపజేస్తోందని స్పష్టం చేశారు.పేద కుటుంబాల పిల్లలు చదువుకు దూరం కాకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని,విద్యకు ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి నారా లోకేష్ ఈ పథకాన్ని రూపుదిద్దారని తెలిపారు.ఈ నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు విద్యార్థులకు చదువుపై మరింత భరోసా కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ కి అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆమడగూరు ఏపీ మోడల్ స్కూల్, ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూలై 22:** విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆమడగూరు మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారి విద్యాభ్యాసం మరియు పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.కలెక్టర్ స్వయంగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన స్థాయిని పరిశీలించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నతమైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, వంటగది పరిశుభ్రతను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని నిబంధనల ప్రకారం నాణ్యతతో అందించాలని స్పష్టం చేశారు. పాఠశాల, కళాశాల ఆవరణ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు తాగునీరు, రన్నింగ్ వాటర్ సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. విధుల్లో అలసత్వం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆమడగూరు తహశీల్దార్ మారుతి ప్రకాష్, స్థానిక రెవెన్యూ అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ.






**అంకుశం న్యూస్ మడకశిర జూలై 22** సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్. రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో నీట్ ఎన్ .ఈ. ఈ. టి.అవకతవకలపై కాంగ్రెస్ ఆగ్రహం. రాజీవ్ గాంధీ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వంపై విమర్శల దాడి. నీట్ పరీక్షల నిర్వహణ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి: రఘువీరా రెడ్డి. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారంటూ కాంగ్రెస్ నాయకుల రఘువీర మండిపాటు. ఢిల్లీలో విద్యార్థులకు అండగా నిలిచిన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీల పట్ల ఢిల్లీ పోలీసుల దురుసు తీరుపై తీవ్ర నిరసన. శాంతియుతంగా పోరాడుతున్న జాతీయ నాయకులపై పోలీసుల ప్రవర్తనను తీవ్రంగా ఖండించిన రఘువీరా రెడ్డి. నిరసన కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.

## కుల నాయకుడికి కష్టం వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం, విలువలు గుర్తుకొస్తాయి జయప్రకాష్ నారాయణ...



**అంకుశం న్యూస్,అనంతపురం, జూలై : 22** ప్రజలే ప్రభువులు, రెండవ స్వతంత్ర పోరాటం, ఆటగాళ్లు మారాలిఅని కల్లబొళ్ళు కబుర్లు చెప్పి..మేధావి ముసుగులో మీ ప్రవర్తన దేనికోసం జయప్రకాశ్ నారాయణ ? లక్షలాది మంది విద్యార్థులు ఈరోజు వారి భవిష్యత్తు కోసం రోడ్లెక్కారు.. మీ గొంతు క మూగబోయింది.. అదే చంద్రబాబు నాయుడు కి కష్టం వస్తే! మాత్రం మీరు, మీ మేధావి వర్గం ప్రజలని ఎప్రిపప్పులు చేసి, చెప్పిన అబద్ధాన్ని గుక్క తిప్పకుండా చెప్పి మీ కులానికి అధికారాన్ని కట్టబెట్టడానికి ఆహర్నిశలో పనిచేస్తున్నారు ఇప్పుడు చెప్పండి ప్రజాస్వామ్యానికి పాతర వేస్తున్నది ఎవరు? ఈ దేశానికి దేశద్రోహులు ఎవరు? మీకు రోజులు దగ్గరపడ్డాయి. ధగాపడ్డ బిడ్డలు రోడ్లెక్కడానికి సిద్ధమయ్యారు, లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ ప్రభుత్వాన్ని ఖండించారు.

## నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి

రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి
యు ఎస్ ఎఫ్ ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపు



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 22 :** నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బందును జయప్రదం చేయాలని యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భీమేష్ మాట్లాడుతూ.....దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న నీట్ యూజీ పేపర్ లీకేజీ, నిర్వహణ వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు.అలాగే గత రెండు రోజులుగా దేశ రాజధాని ఢిల్లీ వీధులలో విద్యార్థులపై జరిగిన దమనకాండను నిరసిస్తూ 24 న ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా పిలుపునిచ్చిందని విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆషాడ గ్రామదేవి ఉత్సవం..



**అంకుశం న్యూస్ మడకశిర జూలై 22** జూలై ఈ నేల 31 వ తేదీన శుక్రవారం గ్రామ దేవత ఊరు మారమ్మ కు జ్యోతుల ఉత్సవాలను ప్రజలు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించాలని అన్ని కులాల పెద్దలతో కమిటీ నిర్ణయించడం జరిగింది.. మడకశిర పట్టణం. నగర పంచాయతి లో 20 వార్డులలో ఉన్నటువంటి అన్ని మతాల పెద్దల తో కలిసి పట్టణంలోని ఊరు మారమ్మ దేవాలయంలో కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలు ఈనెల 31వ తేదీన శుక్రవారం ఊరు మారమ్మ గ్రామ దేవతతో పాటు పట్టణంలో ఉన్నటువంటి అన్ని గ్రామ దేవతలకు అన్ని మతాల ప్రజలు, మహిళలు యువత అందరూ కలిసి వచ్చి ఊరు మారెమ్మ అమ్మవారికి జ్యోతులు ఉత్సవాలు చేసే కార్యక్రమాన్ని అన్ని కులాల పెద్దలతో చర్చించి తీర్మానం చేయడం జరిగింది.. కావున పట్టణంలో ఉన్నటువంటి 20వార్డులో అన్ని కుల సంఘాలు కలిసి స్వచ్ఛందంగా అమ్మవారికి జ్యోతులు మోయాలని తీర్మానించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి. అన్ని కులాలకు సంబంధించిన పెద్దలు అర్చకులు తదితరులు పాల్గొన్నారు..

# నసనకోట ఎంజెపి గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం





**అంకుశం న్యూస్, రామగిరి, జూలై : 22** రామగిరి ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం... మాజీ మంత్రి పరిటాల రవీంద్రుని కల అయిన నసనకోట ఎంజెపి గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రారంభమైంది. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఈ కళాశాలను ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎంజేపీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి మంత్రి కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారు, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బందితో మాట్లాడుతూ పిల్లలతో ఆత్మీయంగా ఫోటోలు తీయించుకున్నారు. పాఠశాలలోని హైస్కూల్ మరియు జూనియర్ కళాశాలకు చెందిన 680 మంది విద్యార్థినులకు స్పోర్ట్స్ మెటీరియల్, యూనిఫాం, ట్రాక్స్ షూస్ తో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. స్థానికులు పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలకు కూడా జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. ఆత్మకూరు మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాలను నిర్మించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు దీనిపై మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వెనుకబడిన రామగిరి ప్రాంతంలో చాలామంది పిల్లలకు సరైన విద్యా సౌకర్యాలు లేక నిరక్షరాస్యులుగా ఉన్న పరిస్థితిని ఆ రోజుల్లో పరిటాల రవి గమనించారన్నారు. అందుకే ఈ ప్రాంతంలో గురుకుల పాఠశాలలను తీసుకురావాలని ఆయన తపించారన్నారు. పేరూరులో బాలుర గురుకుల పాఠశాల ఏర్పాటు చేయించారన్నారు. ఆ తర్వాత నసనకోట ప్రాంతంలో బాలికల కోసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారన్నారు. అయితే అనుకోకుండా పరిటాల రవి మరణం తర్వాత అది మరుగున పడిందన్నారు. పరిటాల రవి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో మరోసారి ఆ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఇక్కడ ఎంజెపి గురుకుల పాఠశాల మంజూరు చేయించారన్నారు. ఇక్కడ పది ఎకరాల స్థలాన్ని కూడా కొనుగోలు చేశామని అన్నారు. ఈరోజు ఇది రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

# ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట-మంత్రి వాసంశెట్టి





**టి.మామిడాడలో రూ.36 లక్షల విలేజ్ హెల్త్ క్లినిక్‌కు శంకుస్థాపన**

**వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:**

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 22:** రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం టి.మామిడాడ గ్రామంలో రూ.36 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవనానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌లు శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయిస్తూ గ్రామ స్థాయిలో ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తోందన్నారు. టి.మామిడాడలో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, తల్లి-శిశు సంక్షేమ సేవలు, వ్యాధి నిరోధక కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని మంత్రి వివరించారు. గ్రామాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు మెరుగైన వైద్య సేవలు పొందేలా ప్రతి గ్రామంలో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ,కోట తాతబ్బాయి, కొల్లు వెంకటేశ్వరావు,ఏం పి టి సి గొల్లపల్లి సింహాద్రి, కూటమి నాయకులు వెలుగుబంట్ల శ్రీరామచంద్రమూర్తి, ఫణి, గ్రామ పెద్దలు, వైద్య శాఖ అధికారులు, స్థానిక ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.

## మిడ్ పెన్నార్ దక్షిణ కాలువపై రూ. 3 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన ఓడ యమ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ...





**అంకుశం న్యూస్, శింగనమల, జూలై : 22** ఈరోజు శింగనమల నియోజకవర్గంలోని మిడ్ పెన్నార్ దక్షిణ కాలువపై రూ. 3 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన ఓడ యమ్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , ఈ సందర్భంగా కాలువ పనుల పురోగతి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ పనులు సమయంలో పూర్తి చేసి రైతాంగానికి రాబోయే పంట కాలానికి ఎలాంటి అవరోధం లేకుండా నీటి సరఫరా చేస్తామని తెలిపారు. అలాగే 3.200 కి.మీ వద్ద ఉన్న ఐరన్ బ్రిడ్జి ఆధునీకరణ పనులకు అంచనాలు రూపొందించాలని ఈ సందర్భంగా అధికారులను సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి ఆదేశించారు.

## జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చెక్క వెంకటరమణ భౌతిక కాయానికి నివాళులర్పించిన కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్



అంకుశం న్యూస్, కదిరి,జూలై:22:జనసేన పార్టీ సీనియర్ నాయకులు,కదిరి పట్టణ కార్యదర్శి చెక్క వెంకటరమణ భౌతికకాయాన్ని ఆయన స్వగ్రామం పులిగుండ్లపల్లి గ్రామం నందు సందర్శించి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు అండగా పార్టీ ఉంటుందని,అధైర్య పడొద్దోని,ధైర్యం చెప్పిన కదిరి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ భైరవప్రసాద్.ఈ కార్యక్రమంలో నాయకులు బ్లూమూన్ శివశంకర్,చలపతి, టీవీ.రమణ,లక్ష్మణ్ , రవికుమార్,రామచంద్ర,అంజిబాబు,ఇర్ఫాన్,రాజేంద్ర ప్రసాద్, మను,గంగరాజు, వెంగళ రాయుడు , రెడ్డమ్మ,సిద్ధిక్,రామ్మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## సూరి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకం?

**-ఏ పార్టీ వైపు అడుగులు.....**

**సూరీడు రాజకీయం ప్రవేశంపై అభిమానులు ఆత్రుత**



**అంకుశం న్యూస్ బత్తలపల్లి జూలై 22 :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గోనుగుంట్ల సూర్యనారాయణ గారి రాజకీయ భవిష్యత్తుపై ప్రస్తుతం అందరిలో రాజకీయ చర్చ జరుగుతున్నది. గత కొంతకాలంగా ఆయన క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్న, ఆయన పేరు ఎత్తగానే కార్యకర్తలల్లో అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. గోనుగుంట్ల సూర్యనారాయణ 2014 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరఫున ధర్మవరం నుండి శాసనసభకు ఎన్నికయ్యారు 2019లో జరిగిన ఎన్నికలలో ఓటమి చవిచూశారు తర్వాత తెలుగుదేశం పార్టీని వీడి బిజెపి తీర్థం పుచ్చుకున్నాడు, 2024 లో జరిగిన ఎన్నికలల్లో కూటమిలో భాగంగా గోనుగుంట్ల సూర్యనారాయణకు కూటమి పార్టీలో జరిగిన రాజకీయ పరిణామాల వల్ల ఆఖరిలో మొండి చేయి చూపి,ధర్మవరం బిజెపి అభ్యర్థిగా ప్రస్తుత మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కేటాయించారు. దీంతో వరదాపురం సూరి బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. ధర్మవరం నియోజకవర్గం లో రాజకీయలకు దూరంగా ఉన్నా తన అభిమానులకు కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. అభిమానులు ఆత్రుత- ధర్మవరం నియోజకవర్గశీ నుండి వరదాపురం సూరి తన రాజకీయ ప్రస్థానం తిరిగి ప్రారంభించాలని అభిమానులు తన స్నేహితులు అతని రాక కొరకు ఎదురుచూస్తున్నారు. టిడిపిలో మౌనం- సూరి సేవలు అవసరము లేనట్టు ? తెలుగుదేశం పార్టీలో గోనుగుంట్ల సూర్యనారాయణ రాకపై స్పష్టత లేదు జిల్లాలోని ముఖ్య టిడిపి నాయకులు ఎవరు ఆయన పార్టీలోనికి రాకపై అధికారకంగా స్పందించడం లేదు మౌనం పాటిస్తున్నారు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి ఆయన సేవలు అవసరము లేదని పార్టీ తరఫున సంకేతాలు వస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గోనుగుంట్ల సూర్యనారాయణ రాజకీయ రీ ఎంట్రీ పై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

## చెక్ డ్యాం ను సందర్శించిన మ్యాంచో పెర్రర్



**బత్తలపల్లి అంకుశం న్యూస్ జూలై 22** ఆర్డిటి అధినేత మ్యాశీచో పెర్రర్ బుధవారం మండలములోని సంగమేశ్వర క్షేత్రం దగ్గర చిత్రావతి నదిపై రైతుల సహకారంతో ఆర్డిటి సంస్థ కోటి 60 లక్షల వ్యయంతో నిర్మించిన చెక్ డాం ను సందర్శించారు. చెక్ డాం నిర్మాణం వల్ల రాకపోకలకు వంతెన గా ఉపయోగపడడంతో పాటు నదిలో నీరు నిలువ ఉండడం వల్ల నది పరివాహ ప్రాంతలలో భూగర్భ జలం మట్టం పెరిగింది. ప్రస్తుత నెలకొన్న వర్షాభావ పరిస్థితులలో కూడా సాగు, తాగు నీరు కు ఈ డాం ఉపయోగపడుతున్నదని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదేవిధంగా దంపెట్ల గ్రామ సమీపాన చిత్రావతి నది పై మరో డ్యామ్ నిర్మించడానికై చిత్రావతి నదిలో స్థలం పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, చెనరాయపట్నం లింగమయ్య, వేల్పుమడుగు నరేందర్ రెడ్డి, సంద్ర రామకృష్ణ, ఆర్డిటి ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పర్యటనకు విచ్చేసినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి స్వాగతం పలికిన హిందూపురం ఎంపీ పార్థసారథి



**అంకుశం న్యూస్, హిందూపురం,జూలై:22:** ఢిల్లీ పర్యటనకు విచ్చేసినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఢిల్లీ విమానాశ్రయం నందు స్వాగతం పలికిన హిందూపురం పార్లమెంటు సభ్యులుబి పార్థసారథి,సహచర పార్లమెంట్ సభ్యులు.

## సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కందికుంట



**అంకుశం న్యూస్, కదిరి,జూలై:22:** కదిరి పట్టణం మున్సిపల్ 34వ వార్డు పాములగుట్ట కాలనీలో రూ.27.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి నిర్మాణంతో పాములగుట్ట కాలనీ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు,వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలగిపోతాయని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గంలోని ప్రతి వార్డు,ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని,ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.